


# కరపత్రం

SINCE 2014

శనివారం ఫిబ్రవరి 28, 2026 | సంపుటి : 2 | సంచిక : 141 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

» కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన
» హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు
» అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన
» మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

## అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

- సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం
- డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన
- ఉద్యానపంటలతో రాయలసీమకు ఆదాయాభివృద్ధి
- గత ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయరంగం నష్టం
- వ్యవసాయ బడ్జెట్‌పై చర్చలో సిఎం చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి27 :** జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవర ఆరోపణలు చేశారు. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో ఏపీకి పదిశాతం వాటా ఉందని ప్రస్తావించారు. శుక్రవారం వ్యవసాయ రంగం బడ్జెట్‌పై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ఉద్యానపంటల దిగుబడుల్ని నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమమేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా.. చర్యలు చేపట్టామని ప్రకటించారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ ఉంది. రాయలసీమలోని 20 లక్షల హెక్టార్ల ఉద్యానపంటల్ని 40లక్షల హెక్టార్లకు పెంచుతాం. దిగుబడులను వెయ్యి మిలియన్ టన్నులకు పెంచుతాం. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తాం. మౌలిక వసతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తాం.

మిగతాద్ది 2 లో




## బిఆర్ఎస్ ఓటమి స్వయంకృతపరాధమే

.లిక్కర్ కేసుతో ఓటమి అన్నది బోగస్ కెటిఆర్ ట్వీట్‌పై మండిపడ్డ కవిత

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** ఢిల్లీ మద్యం కేసు కారణంగానే బిఆర్ఎస్ ఓటమి చెందిందని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. స్వయంకృతంతో ఓడిపోయిన వారు ఇప్పుడు

2 లో

## తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

**హైదరాబాద్:** తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.



2లో..

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

» పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం
» రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి27** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.

## విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?

- విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు


2లో..

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు



## ఢిల్లీ మద్యం కేసు.. కేజ్రీవాల్, కవితకు భారీ ఊరట

- ఢిల్లీ మద్యం కేసు కొట్టివేత కేజ్రీవాల్, కవితకు కోర్టు క్లియర్
- ఆధారాల్లేవు... కేసు డిశ్చార్జ్ సీబీఐపై కోర్టు ఆగ్రహం
- మద్యం పాలసీ కేసులో విముక్తి 23 మందికి ఊరట
- సీబీఐ దర్యాప్తుపై ప్రశ్నలు కోర్టు కఠిన వ్యాఖ్యలు

మద్యం కుంభకోణం కేసు లో దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది.

ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది.

మిగతాద్ది 2 లో

## జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు ప్రారభం

» ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు
» పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు.


మిగతాది 2లో

## ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

- ఢిల్లీలో మళ్లీ ఎన్నికలు జరపాలి
- మీడియాతో అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27** ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారని, ఇప్పుడు దేశానికి వారు క్షమాపణ చెప్పాలని ఆప్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజీవ్రాల్ అన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కేజీవ్రాల్ సహా 23 మంది నిందితులకు ప్రత్యేక కోర్టు విముక్తి కల్పించిన అనంతరం ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఢిల్లీలో మళ్లీ ఎన్నికల జరపాలని మోదీకి సవాలు విసిరారు.'ఏళ్ల తరబడి నేను నిజాయితీని కూడబెట్టుకున్నాను, డబ్బులు కాదు. అవినీతి, అవకతవకలకు పాల్పడలేదు. సీఐబీ, ఈడీ నాపై దాడి చేశాయి. ప్రాథమిక ఆధారాలు లేకుండా అరెస్టు చేశారు.


మిగతాది 2లో

# అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. అందరికీ ఇళ్లు ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం అన్నారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోంది. హౌసింగ్‌లో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోంది. ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తాం. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తాం. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసింది. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం. 2029లోగా అందరికీ ఇంటి స్థలాలూ, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా' అని చంద్రబాబు అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించటం ద్వారా పంటలకు మంచి ధర లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రతి ఏడాది రూ.13,722కోట్లను వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతన్నలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్నదాత సుఖీభవం కింద రూ.7వేలు ఇస్తే... కూటమి ప్రభుత్వంలో రూ.14వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా పేరు చెప్పి జగన్ హయాంలో ప్రభుత్వం నుంచి వచ్చే మిగతా ప్రోత్సాహకాలూ కూడా ఆపివేసిందని ఆగ్రహించారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.10వేల కోట్లకు పైగా అన్నదాతలకు ఇచ్చామని చెప్పుకొచ్చారు. రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు తాము చెల్లించామని స్పష్టం చేశారు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్నదాతల ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కృత్రిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని వివరించారు. కృత్రిమ మేథ అందించే వ్యవసాయ శాస్త్రవేత్తలను రైతుల కోసం నియమిస్తామని తెలిపారు. 8వేలకు పైగా గ్రామాల్లో 15లక్షల మంది రైతన్నలు ప్రకృతి సేద్యం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. 40లక్షల మంది అన్నదాతలను ప్రకృతి సేద్యం వైపు మళ్లించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20లక్షల హెక్టార్లనూ.. 40లక్షల హెక్టార్లకు పెంచుతామని వివరించారు. ఉద్యాన పంటల దిగుబడులను 400మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామని తెలిపారు. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. మౌలిక వసతుల కోసం రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తామని, లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దిల్లీ మద్యం కేసు..
## కేజ్రీవాల్, కవితకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి

కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు దిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది.

### కేసు ఏమిటంటే?

దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవిత (ఝుజఝు)లను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.

# అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం
## బహిరంగ యుద్ధం మొదలు పెట్టామన్న ఖవాజా

**– మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటించిన ఇరాన్**

పాకిస్థాన్– అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఎ÷–గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది. కాబుల్, పక్తియా, కాందహార్‌లోని పలు నగరాలపై వైమానిక దాడులు చేపట్టింది. రెండు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 'సూసైడ్ స్క్వాడ్' అంటూ అఫ్గాన్ మీడియా విడుదల చేసిన చిత్రం ఆందోళన కలిగిస్తోంది. బక్తర్ న్యూస్ ఏజెన్సీ ఈ చిత్రాన్ని షేర్ చేసింది. వారంతా సూసైడ్ బాంబర్ల బెటాలియన్ అని భద్రతా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. వారంతా పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన ప్రాంతాలను టార్గెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించింది. మరోవైపు, పక్తియా, పక్తికా, ఖోస్ట్ వంటి సరిహద్దు ప్రావిన్సుల్లో పాక్ దాడులను ఎదుర్కొంటున్నామని తాలిబన్ ప్రతినిధి వెల్లడించారు. గురువారం పాక్ సైనిక స్థావరాలపై అఫ్గానిస్థాన్ దాడులు చేయడంతో తాజా ఘర్షణలు చెలరేగాయి. తాము చేసింది ప్రతీకారదాడులేనని తాలిబన్లు ప్రకటించుకున్నారు. ఆ వెంటనే పాక్ యుద్ధాన్ని ప్రకటించింది. దీంతో రెండువైపులా భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇక రెండు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ముందుకొచ్చింది. పాకిస్థాన్ దాడులతో అఫ్గాన్ ప్రజలు వణికిపోయారు. 'భూకంపం వచ్చిందేమోనని మేమంతా అనుకున్నాం. ఎందుకంటే కొన్నిరోజుల క్రితం కాబుల్‌లో భూకంపం వచ్చింది. తర్వాత అవి దాడులని అర్థమైంది' అని కాబుల్ నివాసి ఒకరు వెల్లడించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..
## నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ప్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్టాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ ఓటమి స్వయంకృతపరాధమే

మొదటిపేజీ తరువాయి

ఈ కేసే కారణమని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మద్యం కేసులో తన తప్పు తేలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెల్లడైన తర్వాత ఎక్స్‌లో తన అన్న కేటీఆర్ పెట్టిన పోస్టు చూశానని, నాపై పెట్టిన కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిందనట్లుగా ఆయన పోస్టు చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి నేను కారణమా? ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవడం బీఆర్ఎస్ ఓటమికి కారణం. ఉద్యోగాలు ఇవ్వకపోవడం కారణం. అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇవ్వడం కారణం. అన్నిటికంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణెళి పార్టీ ఓటమికి కారణం అంటూ ఏకి పారేశారు. ఇవాళ కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకొని మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదు. కేటీఆర్.. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని అన్నారు. నేను కడిగిన ముత్యంలా వస్తానని అన్నారు. అలాగే తీర్పుతో రుజువు అయ్యిందన్నారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్‌చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'మద్యం కుంభకోణం పేరుతో దిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చారు. ఈ కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైంది. ఇవాళ కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం జరిగింది. ఇదే విధంగా మా నాయకులపై పెట్టిన ప్రతి కేసు రాజకీయ కక్షలో భాగమే. నిజాలు బయటకు రానంత కాలం కాంగ్రెస్, భాజపా దుష్ప్రచారాలను చూస్తూనే ఉంటాం అని పేర్కొన్నారు.

# సైబర్ క్రమ్ నిందితుడి అరెస్ట్

అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నిందితుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. కంబోడియా నుంచి వస్తుండగా చెన్నై విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విశాఖకు చెందిన పెదపూడి ప్రసన్నకుమార్‌గా గుర్తించారు. ఇతడిని మ్యాట్రిమోనియల్, క్రిప్టో ఇన్వెస్ట్ మోసం కేసులో ప్రధాన సూత్రధారిగా గుర్తించారు. ఓ మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్‌లో నకిలీ ప్రొఫైల్ సృష్టించి, బాధితులతో పరిచయం ఏర్పరచుకొని, యువతిగా నటిస్తూ పెళ్లి చేసుకుంటానన్న హామీతో
మోసాలకు పాల్పడినట్లు పోలీసులు విచారణలో తేల్చారు. నకిలీ క్రిప్టో ట్రేడింగ్ ద్వారా పెట్టుబడి పెట్టాలని ప్రలోభాలకు గురిచేసినట్లు గుర్తించారు. ఒకరి నుంచి రూ.11 లక్షలు కాజేసినట్లు విచారణలో తేలింది. దాదాపు 400 నుంచి 500 అక్రమ సిమ్ కార్డులు సేకరించి ఫేక్ అకౌంట్లు తెరిచినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది.

## రాజస్థాన్‌లో మూడు నగరాల పేర్లు మార్పు

**– మౌంట్ అబూ ఇకనుంచి అబూరాజ్**

మూడు ప్రముఖ నగరాలు, పట్టణాల పేర్లను మారుస్తున్నట్టు రాజస్థాన్ ప్రభుత్వం శుక్రవారంనాడు ప్రకటించింది. ప్రఖ్యాత హిల్‌స్టేషన్ మౌంట్ ఆబూ ఇక నుంచి ఆబూ రాజ్‌గా పేరుమార్పు సంతరించుకుంటుంది. జహాజ్‌పూర్ పేరు యజ్ఞపూర్‌గా, కామా పేరు కామవన్‌గా మారనున్నాయి. ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారంనాడు ఈమేరకు ప్రకటించారు.
రాజస్థాన్‌లోని ఏకైక హిల్‌స్టేషన్‌గా మౌంట్ ఆబూకు పేరుంది. ఆరావళి పర్వత శ్రేణిలోని మౌంట్ ఆబూ ప్రధాన పర్యాటక కేంద్రంగా టూరిస్టులను ఆకర్షిస్తోంది. చల్లటి వాతావరణం, నదులు, సరస్సులు, జలపాతాలు, పచ్చని వాతావరణంతో ఏడాదంతా విజిటర్లను అహ్లాదపరుస్తోంది. అలాగే, భిల్వారా జిల్లాలోని జహాజ్‌పూర్ సంస్కృతి, మత ప్రాధాన్యత కలిగిన చారిత్రక పట్టణం. రాజపుత్రుల కాలం నాటి పురాతన ఆలయాలు, మెట్లబావులు, వారసత్వ కట్టడాలు ఎన్నో ఈ ప్రాంతంలో ఉన్నాయి. కాగా, భరత్ జిల్లాలోని కామా పట్టణం సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. బ్రజ్ ప్రాంతంలో భాగంగా శ్రీకృష్ణుడు తన బాల్యాన్ని గడిపిన ప్రదేశంగా ఇది ప్రసిద్ధి చెందింది.

# నటుడు సంజయ్‌దత్‌తో లోకేశ్ భేటీ

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్‌ను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని లోకేశ్ సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా వెల్లడించారు. సంజయ్ దత్‌ను కలవడం ఆనందంగా ఉందని, ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు. తన పాదయాత్ర సందర్భంగా రూపొందించిన పుస్తకాన్ని సంజయ్‌కు అందచేశారు.

## సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పుపట్టిన కోర్టు

ఢిల్లీ లిక్కర్ కేసులో 'సౌత్ గ్రూప్' పేరుపై సీబీఐ కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. లిక్కర్ కేసులో కొంతమంది నిందితులను వారి ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని 'సౌత్ గ్రూప్' అని పిలవడం సరైన పద్ధతి కాదని న్యాయస్థానం హెచ్చరించింది. 'సౌత్ గ్రూప్' అనే పదానికి చట్టంలో ఎలాంటి ఆధారం లేదని స్పష్టం చేసింది. నేరం నిరూపించడానికి ప్రాంతం లేదా వారు ఎక్కడి వాళ్లు అన్నది సంబంధం లేదని తేల్చిచెప్పింది. మరి మిగతా నిందితులను 'నార్త్ గ్రూప్' అని ఎందుకు పేరు పెట్టలేదని... ఇది ఒకపక్షపాతంగా కనిపిస్తోందని మందలించింది. ప్రాంతం ఆధారంగా ఇలా పిలవడం వల్ల ప్రజల్లో, కోర్టులో కూడా ఒక తప్పుడు భావన కలుగుతుందని సీబీఐ కోర్టు అభిప్రాయపడింది. క్రిమినల్ కేసులు వ్యక్తి చేసిన పనిపై ఆధారపడి ఉండాలని, అతను ఎవరు..?, ఎక్కడి వాళ్లు,? అన్నవిషయంపై కాదని స్పష్టం చేసింది. నిందితుడిని అతని చర్యల ఆధారంగా మాత్రమే విచారించాలని సూచించింది. అతని జాతి, ప్రాంతం, జాతీయత వంటి అంశాలను ఈ కేసులోకి లాగడం తగదని పేర్కొంది. ఇలా చేయడం న్యాయమైన విచారణ హక్కుకు విరుద్ధమని తెలిపింది. అమెరికా కోర్టు ఇచ్చిన ఒక తీర్పును కూడా ఉదాహరణగా సీబీఐ కోర్టు ప్రస్తావించింది. జాతి లేదా జాతీయత ఆధారంగా నిందితులను పిలవడం తప్పని అక్కడ కూడా చెప్పారని న్యాయస్థానం గుర్తు చేసింది.

# ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

మొదటిపేజీ తరువాయి

ఇవాళ కోర్టు 600 పేజీల తీర్పులో ఈ కేసులో చిన్న సాక్ష్యం కూడా లేదని తేల్చిచెప్పింది. ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయడానికి ఇద్దరు వ్యక్తులు... మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారు. ఇవాళ ఆ ఇద్దరూ దేశానికి క్షమాపణలు చెప్పాలి' అని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీకి మళ్లీ ఎన్నికలు జరిపాలని, ఇందుకు మోదీ సిద్ధమేనా అని కేజ్రీవాల్ సవాలు విసిరారు. ఎన్నికల్లో 10 సీట్లకు మించి వాళ్లు గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ సహా పార్టీ నేతలు రోడ్‌షో నిర్వహించారు.

# విద్యా కమిషన్‌లో
## విద్యావేత్తలేరీ ?

మొదటిపేజీ తరువాయి

కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు. వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నదని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

## మెడికల్ సీట్ల పేరుతో వందమందికి మోసం

**– ఇద్దరు కేటుగాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు**

మెడికల్ సీట్లు ఇప్పిస్తామని చెప్పి దాదాపు 40 లక్షల రూపాయలు మోసం చేసిన ఘటన కుత్బుల్లాపూర్, పేట్ బాషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం మోసానికి పాల్పడిన ఇద్దరు కేటుగాళ్లను పేట్ బాషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. జీడిమెట్ల విలేజ్ లోని ఓ బాధితుని ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఎస్.హెచ్ఓ తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు అర్వింద్ రావు(40), న్యూఢిల్లీ, వెంకటరావు(58) హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులే టార్గెట్ గా దాదాపు 100 మందిని మోసం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. దాదాపు 2 కోట్ల50 లక్షలకు పైగా మోసం చేసినట్టు పోలీసుల వెల్లడించారు. నిందితుల నుంచి నకిలీ అలాట్‌మెంట్ లెటర్స్, ఐడీలు, నకిలీ ఒప్పందపత్రాలు, 4 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

# జూబ్లీహిల్స్‌పై ఫ్లై ఓవర్ పనులు ప్రారభం

మొదటిపేజీ తరువాయి

ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎ÷–లాన్ చేశామని చెప్పుకొచ్చారు. ఫ్లై ఓవర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7 ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా జోయల్ డేవిస్ మాట్లాడుతూ నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్– 45 మీదుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజారాహిల్స్ రోడ్ నెంబర్–2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు. రెండున్నర నెలలపాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.

## డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి..

**– ట్రాఫిక్ ఏసీపి సి.హెచ్.శ్రీనివాస్**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 27:**
డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఏసీపి సి.హెచ్.శ్రీనివాస్ సూచించారు. రామగుండం ట్రాఫిక్ పోలీస్ అరైవ్ అలైవ్ 2026 రహదారి భద్రత, నియమాలు పాటించుట 2వ దశ, రాష్ట్రవ్యాప్తంగా 22-02-2026 నుండి 28-02-2026 వరకు నిర్వహిస్తున్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో రహదారి భద్రతను పెంపొందించడానికి శుక్రవారం కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాల మేరకు సి.హెచ్.శ్రీనివాస్ ట్రాఫిక్ ఏసీపి, రామగుండం ఆధ్వర్యంలో మన రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి పరీక్షలి, షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, ఆటోడ్రైవర్లు, స్కూల్ బస్సు డ్రైవర్లు కు వారి కంటి పరీక్ష చేయించారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు చేయించడం జరిగింది. సుమారు 200 మంది డ్రైవర్లు పరీక్ష చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రైవర్లు తమ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవాలని, వారు సురక్షితమైన మార్గంలో పోవాలని వారికి సంబంధించిన డాక్యుమెంట్లు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఉంచుకోవాలని, మద్యం తాగి వాహనం నడపరాదని ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.రాజేశ్వరరావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామగుండం, జి.హరి శేఖర్, రామరాజు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం నూతన భవన నిర్మాణానికి భూమి పూజా...

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 27..**
జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం లో నూతన భవన నిర్మాణం కోసం 27-02-2026 శుక్రవారం ఉదయం భూమి పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. విద్యాభివృద్ధి దిశగా మరో కీలక అడుగుగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజలో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమం సంప్రదాయబద్ధంగా సాగింది. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, నూతన భవనం ఆధునిక సౌకర్యాలతో నిర్మితమై ఉత్తమ విద్య అందించాలనే ఆకాంక్షతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి జావేద్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, దిడ్డి కోమల (రాము), ఒగ్గు రమేష్, కొలుగూరి సురేష్, చింతల శ్రీనివాస్, కొలకాని రాజకుమారి, రాజు, గుర్రం కావ్య, పరశురాములు తదితరులు పాల్గొన్నారు. వారి సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం జరగడం విశేషంగా నిలిచింది.

ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, విద్యా రంగం అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.



పాఠశాలలో ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా మైదానం వంటి సౌకర్యాలతో నూతన భవనం నిర్మాణం చేపట్టడం అభినందనీయమని తెలిపారు. మున్సిపాలిటీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠ జిల్లా కార్యదర్శి శ్రీ తెల్ల రాజమౌళి, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి, డా. ముక్క రాజేశ్వరయ్య పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల వ్యవస్థాపక ప్రధానాచార్యులు పూజారి సాంబయ్య, సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ఉపాధ్యక్షులు పాకాల రవీందర్ రెడ్డి, కార్యదర్శి దాసరి రవీందర్, మామిడి ఐలయ్య, సభ్యులు బుర్ర శివయ్య, శ్రీమన్నారాయణ, కేతిపల్లి మాధవ రెడ్డి, దొంతుల రాజకుమార్, రావికంటి నీలకంఠం, గార్రెపల్లి నిరుపమ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాఠశాల ప్రధానాచార్యులు గుడి కందుల సుదర్శన్ మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన వాతావరణం కల్పించగలమని



తెలిపారు. పూర్వ విద్యార్థులు, పూర్వాచార్యులు, తల్లిదండ్రులు, ఆచార్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ భూమి పూజా కార్యక్రమం పురోహితులు ఎలుపాక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో నిర్వహించబడింది. విద్యా వికాసానికి నాంది పలికిన ఈ శుభకార్యంతో జమ్మికుంటలో విద్యారంగం మరింత పురోగమించాలని అందరూ ఆకాంక్షించారు.

## జమ్మికుంటలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు ఆర్యవైశ్య యువజన సంఘం ఘన సన్మానం..



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట:పిబ్రవరి 27**
జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ మరియు కౌన్సిలర్లకు ఘన



సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక రాధాకృష్ణ కళ్యాణ మండపంలో నిర్వహించబడింది.యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్ హుజూరాబాద్ నియోజకవర్గ యూత్ నాయకుడు దేవునూరి వినయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుగా గెలిచిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు చందా రాజు, బచ్చు మాధవి శివశంకర్‌తో పాటు ఇతర కౌన్సిలర్లు దిడ్డి రామ్, చింతల శ్రీనివాస్, కొలుగూరి సురేష్, గుర్రం కావ్య పరశురామ్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సంఘం ప్రతినిధులు ప్రజల ఆశలను నెరవేర్చేలా సేవ చేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు అయిత మహేష్, లెంక్కలపెల్లి శరత్ కుమార్, యంసాని సురేష్, భూపతి సంతోష్ యాద శ్రీధర్ తదితరులు మరియు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## జగ్గాపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయం సందర్శించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్....

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 27...**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో వెలసిన గ్రామదేవత శ్రీ పోచమ్మతల్లి అమ్మవారిని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గ్రామ ప్రజల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు కలశాలతో స్వాగతం చేయగా, యువకులు హారతులతో ఆతిథ్యం అందించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

అమ్మవారి సన్నిధిలో చైర్మన్ గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. అలాగే జమ్మికుంట పట్టణం మరియు పరిసర గ్రామాల అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, రహదారులు, కాలువల నిర్మాణం, పారిశుధ్య పనులు మరింత వేగవంతం కావాలని కోరుతూ ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవత ఆశీస్సులతో ప్రజాసేవలో ముందుకు సాగుతానని తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వంశీ చైర్మన్ ని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు ఆయనకు అభినందనలు



తెలియజేస్తూ తమ గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. చైర్మన్ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతోనే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమవుతాయని పేర్కొన్నారు. కౌన్సిలర్లు కోలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, పరశు రామ్, లక్ష్మణ్ తమ ప్రసంగాల్లో గ్రామ అభివృద్ధికి చైర్మన్ నాయకత్వం కీలకమని తెలిపారు. గ్రామ వార్డు సభ్యులు నోముల వినయ్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు కూడా తమ అభిప్రాయాలు వెల్లడించారు.



కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అమ్మవారి జాతరలు, ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహించేందుకు సహకరిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. చివరగా గ్రామ ప్రజలతో చైర్మన్ ఆత్మీయంగా ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ విధంగా పోచమ్మతల్లి అమ్మవారి దర్శనం కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. గ్రామ దేవత కటాక్షంతో జమ్మికుంట మండలంలో మరింత అభివృద్ధి, ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందాలని అందరూ ఆకాంక్షించారు.

# కుట్రలు పటాపంచలు

- **కడిగిన ముత్యంలా కవితక్క.**
- **కుట్రదారులకు చెంపదెబ్బ కోట్టే విధంగా తీర్పు ఇచ్చిన న్యాయ స్థానం.**
- **గుంజపడుగు హరిప్రసాద్**
- **జిల్లా అధ్యక్షులు తెలంగాణ జాగృతి**

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27**
కరీంనగర్ లో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్స్ పంపిణి చేసి సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత మీద పెట్టిన తప్పుడు కేసును పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేయడం చాలా సంతోషకరమనీ ,కవిత పై పెట్టిన ఢిల్లీ లిక్కర్ కేసు అనేది తప్పుడు కేసు అని రౌస్ ఎవెన్యూ కోర్టు తేల్చి చెప్పి కేసులు కొట్టివేయడం సంతోషకరమైన విషయం సిపిఐ పెట్టిన లిక్కర్ లో కేసులో స్కాం లేదని కోర్టు



తీర్పు ఇచ్చిందని అన్నారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం కావాలని రాజకీయంగా దెబ్బ కొట్టడం కోసమే ఇలాంటి తప్పుడు కేసులకు పాల్పడిందని ఈ కేసులో కవిత తో పాటు కేజ్రీవాల్ మనీష్ సిసోసిడా అందరికీ క్లీన్ చీట్ వచ్చిందని అన్నారు. నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా ధర్మం గెలుస్తుంది సత్యం నిలబడుతుంది చెప్పడానికి ఈ తీర్పే నిదర్శనం. తెలంగాణ ఆడబిడ్డపై అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి న్యాయ స్థానంలో చెప్ప దెబ్బ లాంటి తీర్పు వచ్చిందని తెలంగాణ ప్రజలు రాబోయే ఈ కలలో అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు. రాజకీయంగా సహకరించాని వారిపైన ఇలాంటి అక్రమ కేసులు పెట్టడం మానుకోకపోతే ప్రజలే బిజెపి పార్టీకి బుద్ధి చెబుతారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, జిల్లా సీనియర్ నాయకులు వారల శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, పిన్నింటి సంగీత రెడ్డి, యండి సల్మ, పూదరి రజేశ్వరి గౌడ్, చంటి శ్రీనివాస్, కుర్ర పోచాయ్య, గాలిపల్లి రాత్కకర్ చారి, యండి హుసైన్ జంగ అపర్ణ, బండ అశోక్, సంతోష్ యాదవ్, కుర్ర కౌసిక్, బసవేణి రాజేందర్, గర్వకుర్తి విద్యాసాగర్, గుండెటి తిరుపతి పుసాల పవన్, వీణ రజీ తదితరులు పాల్గొన్నారు

## కుక్కునూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన మెదక్ జిల్లా విద్యాధికారిని విజయలక్ష్మి

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ఫిబ్రవరి 27**
మెదక్ జిల్లా విద్యాధికారినివిజయ లక్ష్మి శుక్రవారం నాడు వెల్దుర్తి మండలం కుక్కునూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. గ్రంథాలయశీ, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం వేసినారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షల సమయం దగ్గరగా ఉందున కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని పదవ తరగతిలో మంచి ఫలితాలతో పాస్





కావాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పింది వినాలని, పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు, మంచి ఫలితాలు సాధించాలని, క్రమం తప్పకుండా పదవ తరగతి క్లాసులు తీసుకోవాలని సందర్భంగా డిఇఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, టీఎస్ యుపిఎఫ్
జిల్లా అధ్యక్షులు పద్మారావు, ఉపాధ్యాయులు రవి నాగరాజు, చందర్ దామోదర్, అక్బర్ అలీ, అనురాధ,గాయత్రి సునీత, శశిరేఖ, నీలిమ,లక్ష్మీ మొదలైన వారు పాల్గొన్నారు.

## సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ పుస్తకావిష్కరణ

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27**
సంత్ రవిదాస్ 15-16వ శతాబ్దపు గొప్ప భక్తి ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త అని సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత బాధ్యులు పుల్లూరి రామారావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి కొనియాడారు.సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ యొక్క పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం రోజున కరీంనగర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కాశీలో చర్మకారుల కుటుంబంలో జన్మించిన సంత్ రవిదాస్ ముఖ్యంగా కులం, మతం , లింగ బేధాలను వ్యతిరేకించారని, మనుషులందరూ సమానమని, తన భక్తి గీతాలు, అద్వైత బోధనలతో , భగవంతుడు ఒక్కడే అని



సమానాత్వాన్ని బోధించారన్నారు. సంత్ రవిదాస్ రాసిన భజనలు , శ్లోకాలు , సిక్కుల పవిత్ర గ్రంథం గురు గ్రంద్ సాహిబ్ లో చోటు చేసుకున్నాయన్నారు. భక్తితోనే దేవుణ్ణి చేరుకోవచ్చనీ సంత్ రవిదాస్ అనేక భక్తి గీతాలు , ఆధ్యాత్మిక కవిత్వం భక్తి ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. మనలోనే దేవుడు ఉన్నాడని ఆయన చాటి చెప్పారని, ఆయన బోధనలు నేటికీ ప్రజలను ప్రేరేపిస్తున్నాయన్నారు. రవితేజ జయంతిని మాఘ పౌర్ణమి రోజున ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి
తెలంగాణ ప్రాంత భాద్యులు పుల్లూరి రామారావు పురుషోత్తం దావు సంతోష్ కుమార్ , చంద్రగిరి సత్తయ్య, దొంతుల మల్లేశం, దొంతుల శ్రీనివాస్, దేవరకొండ సునీల్, సుందరగిరి సందీప్, దేవరకొండ నరేష్ బాబు,దేవరకొండ చంద్రమోహన్ అలిసేరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు పార్లమెంట్ కోఆర్డినేటర్ గా బేతి మహేందర్ రెడ్డి.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27**
జనసేన సభ్యత్వ నమోదు చేసుకోండి – 5 లక్షల భీమా పొందండి.
తెలంగాణలోనే కరీంనగర్ ను జనసేన సభ్యత్వ నమోదులో అగ్రభాగాన నిలుపుతాం.
అవినీతి, అక్రమాల పై, ప్రజా సమస్యల పై పోరాటమే జనసేన లక్ష్యం.
కరీంనగర్ లో వాహనదారులకు అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించాలని జనసేన డిమాండ్.
పార్టీల అగ్ర నేతల అంతర్గత ఒప్పంద రాజకీయాలను ప్రజల ముందు ఎండగట్టుతాం.
జనసేన పార్టీ సభ్యత్వ నమోదు పార్లమెంట్ కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి వెల్లడి.
జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించి, సభ్యత్వ నమోదుకు రూ.2 కోట్లు విరాళం అందించి, తొలి సభ్యత్వాన్ని పవన్ కళ్యాణ్ తీసుకున్నారని నూతనంగా నియామకమైన కరీంనగర్ పార్లమెంట్ సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. జనసేన పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ఎవరైతే ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటారో వారిని "ఉద్యమి"గా, పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీ సిద్ధాంతాలకి ఆకర్షితులను చేసి సభ్యత్వ నమోదు చేసేవారిని "సాధక్"గా, జనసేన పార్టీ చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధా శక్తిని, సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని "ప్రదాత"గా పిలుస్తామని పవన్ కళ్యాణ్ ప్రకటించడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో ప్రైవేట్ ఉద్యోగులను, వివిధ రకాల యూనియన్ లను, వివిధ కుల సంఘాలను, చిన్న చిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారులు, వర్తక, వాణిజ్య వ్యాపారాలు చేసుకునే వారి నుంచి కూలి పనులు చేసుకునే వారిదాకా, ముఖ్యంగా యువత, మహిళలను భారీ సంఖ్యలో ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగస్వాములు చేయాడమే లక్ష్యంగా, సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ?5 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కూడా కల్పిస్తామని, ఇంత మొత్తం భీమా ఏ రాజకీయ పార్టీ ఇవ్వట్లేదని పేర్కొంటూ, అలాగే జనసేన పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకొని, పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేవారే ముఖ్యమని, అలాంటి వారే పార్టీకి అవసరమని పేర్కొంటూ కరీంనగర్ ను తెలంగాణలోనే సభ్యత్వ నమోదులో అగ్రభాగాన నిలుపుతామని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ లో వివిధ అభివృద్ధి ముసుగులో జరుగుతున్న పనులలో అవకతవకల పై, అవినీతి, అక్రమాల పై ఎప్పటికప్పుడు నిలదీస్తూ, ప్రజా సమస్యల పై పోరాటం చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీ పని చేస్తుందని, అలాగే వివిధ రాజకీయ పార్టీల అగ్ర నేతలు వారి వ్యక్తిగత ఆర్థిక స్వప్రయోజనాల కోసం, అధికారం, హోదాల కోసం అంతర్గత ఒప్పంద రాజకీయాలను ప్రజల ముందు ఎండగట్టుతామని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. మరి ముఖ్యంగా స్మార్ట్ సిటీగా పేర్కొంటున్న కరీంనగర్ లోని కళాభారతి ప్రక్కన వాహనదారులకు అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించే విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కార్పొరేటర్ గా ఉన్న సమయంలో అనేక సార్లు తొలగించాలని డిమాండ్ చేసిన విషయం అందరికి తెలిసిందేనని, కానీ నేడు 2019 నుండి పార్లమెంట్ సభ్యునిగా, బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా, నేడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి భాధ్యతల్లో కొనసాగుతున్న కూడా కనీసం అడ్డంగా ఈద్గా గోడ తొలగించే విషయంలో చొరవ తీసుకోకపోవడం సిగ్గుచేటని, ఈ విషయంలో ప్రజలు చర్చించుకుంటున్నారని, అలాగే కరీంనగర్ నగర పాలక సంస్థ పాలకవర్గం బిజెపి చేజిక్కించుకున్న విషయం అందరికి తెలిసిందేనని, నగర పాలక సంస్థ మొదటి సర్వసభ్య సమావేశంలో అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించాలని తీర్మానం చేసి ఆమోదం తెలిపే విధంగా మంత్రి బండి సంజయ్ కుమార్ పాలకవర్గానికి సూచించాలని డిమాండ్ చేస్తూ, వాహనదారుల ఇబ్బందులను, ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నేత బేతి మహేందర్ రెడ్డి బండి సంజయ్ కుమార్ ను డిమాండ్ చేశారు.
కరీంనగర్ పార్లమెంట్ జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకు కోఆర్డినేటర్ గా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్ కే సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు రాధారం రాజలింగం లకు బేతి మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కందుల రాజీ రెడ్డి, శివ రెడ్డి, పెంటాల మహేష్, పొన్నాల తిరుపతి, వోద్నాల రాజు, జంగ మహేష్, వీర్ల శ్రీనివాస్ రావు, సిరిసిల్ల రాము, కందకట్ల స్వరూప, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ రవిదాస్ ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త...

– సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ పుస్తకావిష్కరణ సందర్భంగా సామాజిక సమరసత బాధ్యులు రమేష్ రెడ్డి ,పుల్లూరి రామారావు,..



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27..**
సంత్ రవిదాస్ 15–16వ శతాబ్దపు గొప్ప భక్తి ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త అని సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత బాధ్యులు పుల్లూరి రామారావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి కొనియాడారు.సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ యొక్క పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం రోజున కరీంనగర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ కాశీలో చర్మకారుల కుటుంబంలో జన్మించిన సంత్ రవిదాస్ ముఖ్యంగా కులం, మతం , లింగ బేధాలను వ్యతిరేకించారని, మనుషులందరూ సమానమని, తన భక్తి గీతాలు, అద్వైత బోధనలతో , భగవంతుడు ఒక్కడే అని సమానాత్వాన్ని బోధించారన్నారు. సంత్ రవిదాస్ రాసిన భజనలు , శ్లోకాలు , సిక్కుల పవిత్ర గ్రంథం గురు గ్రంద్ సాహిబ్ లో చోటు చేసుకున్నాయన్నారు. భక్తితోనే దేవుణ్ణి చేరుకోవచ్చనీ సంత్ రవిదాస్ అనేక భక్తి గీతాలు , ఆధ్యాత్మిక కవిత్వం భక్తి ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. మనలోనే దేవుడు ఉన్నాడని ఆయన చాటి చెప్పారని, ఆయన బోధనలు నేటికీ ప్రజలను ప్రేరేపిస్తున్నాయన్నారు. రవితేజ జయంతిని మాఘ పౌర్ణమి రోజున ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి
తెలంగాణ ప్రాంత భాద్యులు పుల్లూరి రామారావు పురుషోత్తం దావు సంతోష్ కుమార్ , చంద్రగిరి సత్తయ్య, దొంతుల మల్లేశం, దొంతుల శ్రీనివాస్, దేవరకొండ సునీల్, సుందరగిరి సందీప్, దేవరకొండ నరేష్ బాబు,దేవరకొండ చంద్రమోహన్ అలిసేరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బదిరుల పాఠశాలలో ముందస్తు సైన్స్ డే వేడుకలు.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27**
ఫిబ్రవరి 28 నేషనల్ సైన్స్ డే ని పురస్కరించుకొని ముందస్తు గా నగరంలోని భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బధిరుల పాఠశాలలో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు శివ జ్యోతి మాట్లాడుతూ పిల్లలు వినికిడి , మాటలు లోపంతో వివరణ చేయలేరు కనుక పిల్లల్లో ఉన్న మేధాశక్తిని ముగ్గుల ద్వారా సైన్స్ పటాలు వాళ్లలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటకు వచ్చే దిశగా ప్రతి సంవత్సర లాగానే ఈ సంవత్సరం కూడా బదిరుల పాఠశాలలో సైన్స్ డే వేడుకలు నిర్వహించి పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన గర్రెపల్లి రాణిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బదిరుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసీరామ్ , ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

# ఎన్పీడీసీఎల్, ట్రాన్స్కో అధికారులసర్కిల్ రివ్యూ సమావేశం



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27**
కరీంనగర్ సర్కిల్ రివ్యూ మీటింగ్ జరిగినది. ఈ సమావేశంలో డైరెక్టర్ ఆపరేషన్ వరంగల్ టి .మధుసూదన్ వివరిస్తూ రాబోయే వేసవి కార్యచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని ఏడీలకు , డిఈ లకు ఆదేశించడం జరిగింది. ఈ మీటింగ్ లో ఎన్పీడీసీఎల్ అధికారులు , ట్రాన్స్కో అధికారులు జాయింట్ రివ్యూ మీటింగ్ నిర్వహించి ట్రాన్స్కో లో వేసవి ప్రణాళిక సంబంధిత అవసరాలు ఎక్కడైతే పవర్ ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంపు, అదనం ట్రాన్స్ఫార్మర్లు , లైన్లో ఓవర్ లోడ్ గురించి చర్చలు జరిపి వాటిని వేసవి కాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చూసుకోవాలని , డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు ఓవర్ లోడ్ అయ్యే అవకాశం ఉంటే రికార్డెడ్ మాక్సిమం డిమాండ్ ఆధారం చేసుకొని అదనపు, సామర్థ్యం పెంపుదల ట్రాన్స్ఫార్మర్ పెట్టాలని , 33ఖ౦ డ 11ఖ౦ లైన్లు ఓవర్ లోడ్ అయ్యే అవకాశం ఉన్నచోట కొత్త లైన్లు ఏర్పాటు చేయమని , పోలె సంఖ్య నెంబరు వేసి ఆన్లైన్లోనే జిఐఎస్ కోఆర్డినేటర్స్ తో డిజిటలిజషన్ చేయాలని ఏఈలు ను ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్ గుట్ట ప్రాంతాల్లో ఉండే చోట లైటింగ్ అరెస్టులు త్వరగా ఎస్టిమేట్ వేసి పనిచేయాలని , ఇక నుండి ఎల్ సి ఆన్లైన్ లో తీసుకోవాలని, తీసుకోవడం వల్ల సంబంధిత సిబ్బంది భద్రత ప్రమాణాలు పాటిస్తారని ఆదేశించడం జరిగింది. ప్రజా బాట ప్రోగ్రాం మంగళవారం, గురువారం, శనివారం తమ సెక్షన్ పరిధిలో ఉన్న సిబ్బందిని తో అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకొని అదే రోజు ఆ సమస్యల్ని పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఇకపై ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్ అయినచో డిపార్ట్మెంట్ లోని రవాణా చేయాలని , ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోవడం 5 నుంచి 10 శాతం వరకు తగ్గాలని ఆదేశించడం జరిగింది. వినియోదారులకు అంతరాయాలు లేకుండా 11 ఖ౦,33ఖ౦ మెయింటెనెన్స్ చేయాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో బి .అశోక్ సిఈ(శీజా–1)వరంగల్, విజయ్ కుమార్ పాపారావు సిఈ జోన్ ట్రాన్స్కో కరీంనగర్, వి గంగాధర్ ఎస్ ఇ ఓపి కరీంనగర్, ఎన్ శ్రీనివాస్ ఎస్ఇ ఓఎంసి ట్రాన్స్కో కరీంనగర్, డిఈలు ఉపేందర్, రాజం, లక్ష్మారెడ్డి,ఎం తిరుపతి మరియు ట్రాన్స్కో డీఈలు, నాూా రాజేంద్రప్రసాద్, ఏవోలు, ఏఏఓలు, ఏడిఈలు , తదితరులు పాల్గొన్నారు.

# మహిళా త్యాగమూర్తుల జీవిత చరిత్రను అధ్యయనం చేయాలి జేఏసీ నాయకుల పిలుపు



**కరపత్రం ప్రతినిధి భీమదేవరపల్లి**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి , ఎలుకతుర్తి మండలాలలో ఆనాటి మహిళా త్యాగమూర్తుల జీవిత చరిత్రపై మహిళలకు వ్యాసరచన పోటీలు హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాటి మహిళా త్యాగమూర్తుల జీవిత చరిత్రలను నేటితరం అధ్యయనం చేయాలన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళలు చైతన్యవంతమై పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ రోజున బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ దేగల సారయ్య, నాయకులు చెప్పియాల ప్రకాష్, గాండ్ల పద్మ, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, ఉప్పుల కుమారస్వామి, పెట్టం కుమారస్వామి, వేముల జగదీష్, ఓగే శేఖర్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్....



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 27.**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు లో బూరుగుపెల్లి శ్రీకాంత్ కుమార్తె చిన్నారి నేహశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వార్డు ప్రజల సమక్షంలో అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఇంటి ఆవరణ మొత్తం అలంకరణలతో మెరిసిపోతూ పండుగ వాతావరణాన్ని తలపించింది. చిన్నారి నేహశ్రీకి ఆకర్షణీయంగా అలంకరించిన వేదికపై కేక్ కటింగ్ కార్యక్రమం హర్షధ్వానాల మధ్య జరిగింది.
ఈ ఆనందోత్సవానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, విద్యాభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అలాగే వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్, కొలుగూరి సురేష్, పరుశురాం, దీక్షిత్ తదితరులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వార్డు నాయకులు రాము, అఖిల్, అశోక్, అనిల్, శ్రీకాంత్, శ్రావణ్ తదితరులు పాల్గొని వేడుకను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. స్థానిక ప్రజలు, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబానికి తమ అభినందనలు తెలియజేశారు.
చిన్నారి నేహశ్రీ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించబడగా, చిన్నారికి బహుమతులు అందజేశారు. పిల్లల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విందు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ఒక్కరూ చిన్నారితో ఫోటోలు దిగుతూ ఆనందాన్ని పంచుకున్నారు.
ఈ సందర్భంగా కుటుంబ పెద్దలు మాట్లాడుతూ చిన్నారి మొదటి పుట్టినరోజును ఇంత ఘనంగా నిర్వహించడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, మిత్రులు, బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారి నేహశ్రీ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, కుటుంబానికి కీర్తి తేవాలని అందరూ ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకం

– ఖని వన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 27:**
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని లారీ అసోసియేషన్ లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 100 మంది లారీ డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించు కున్నారు. డ్రైవర్లకు చూపు సమస్యలు ఉన్నాయా లేదా అనే అంశంపై వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు. కంటి చూపు సరిగా లేకపోతే రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశముందని కావున డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ ఇంద్రసేన రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా కంటి పరీక్షలను నిరంతరం చేయించుకోవాలని సూచించారు. లారీ డ్రైవర్లకు కంటి చూపు పై అవగాహనా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ రమేష్ కంటి డాక్టర్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి సుహాసినిల ఒడి బియ్యం

– 108 సార్లు అష్టోత్తర శతనామాల జపం



**కరపత్రం ప్రతినిధి, వేములవాడ**
వేములవాడ పట్టణంలో శుక్రవారం ఏకాదశి సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పట్టణానికి చెందిన సుమారు 70 మంది బుక్క కుల సుహాసినిలు లోకకళ్యాణార్థం అమ్మవారికి పసుపు, కుంకుమ, ఫలహారాలు, చీర, సారెతో పాటు ఒడిబియ్యం సమర్పించారు. మొదటి బైపాస్ రోడ్డునుంచి ఆలయం వరకు కోలాటాలతో నగర సంకీర్తన నిర్వహించిన మహిళలు, అనంతరం అమ్మవారి అష్టోత్తర శతనామాలను 108 సార్లు జపించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమం ముగిసిన తరువాత పరస్పరం పసుపు, బొట్టు పెట్టుకుని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సుహాసినిలు దేవరకొండ అరుణకుమారి, బండి శైలజ, బండి వనిత, దేవరకొండ విద్య, కామారపు అనంతలక్ష్మి, కామారపు చంద్రిక, కామారపు సత్యలక్ష్మి, చింతల భాగ్యలక్ష్మి, చింతల విజయ, చింతల స్వరూప, దేవరకొండ జయశ్రీ, కామారపు వాణి, కామారపు మౌనిక, కామారపు శైలజ, దేవరకొండ వాసు తదితరులు పాల్గొన్నారు.